మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



ఆర్టీసీ బస్సుకి తప్పిన పెను ప్రమాదం

పొలాలలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..20 మంది ప్రయాణికులు క్షేమం

పొలాల్లోకి దూసుకెళ్లి ఆగిన ఆర్టీసి బస్సు

ఇటిక్యాల ఆగష్టు 18 ప్రభాతవార్త : 44 నెంబర్ జాతీయ రహదారి మానవపాడు స్టేజిలో ఆర్టీసీ బస్సుకు ద్విచక్ర వాహనం అడ్డు రావడంతో డ్రైవర్ తిరుపతయ్య చాకచక్యంగా నడపడంతో బస్సు అదుపు కాక రోడ్డు పక్కకు పొలాల్లోకి తీసుకెళ్లడంతో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ప్రయాణికులు ఊపిరి పీల్చుకొని ప్రమాదం నుండి బయటపడ్డారు. హైదరాబాద్ ఫరూక్ నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు డిపో నుండి 20 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరగా మార్గమధ్యంలోని మానవపాడు మండల స్టేజి 44వ నెంబర్ జాతీయ రహదారిపై బోరవెల్లి గ్రామం నుండి మానవపాడుకు ద్విచక్ర వాహనంపై సుదర్శనని వ్యక్తి అకస్మికంగా రహదారిపైకి రావడంతో బస్సు డ్రైవర్ తిరుపతయ్య చాకచాక్యంగా బైకును తప్పించ బోగా రోడ్డు నుండి బస్సు పొలాల్లోకి తీసుకెళ్లింది. దీంతో బస్సులో ఉన్న 20 మంది ప్రయాణికులకు ఎలాంటి గాయాలు తగలకపోవడంతో ప్రయాణికులందరూ ఊపిరి పీల్చుకున్నారు. అలాగే ఈ ఘటనలో బైకును బస్సు తగలడంతో సుదర్శన్ కు గాయాలు కాగా వెంటనే అతనిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే బస్సు ఒక్కసారిగరా పొలంలోకి దూసుకెల్లడంతో అందులో ఉన్న ప్రయాణికులు కేకలు వేశారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో డ్రైవర్ అప్రమత్తం కావడంతో పెద్ద పెను ప్రమాదం తప్పిందని ఈ సందర్భంగా డ్రైవర్ ను ప్రయాణికులు అభినందించారు.

అన్నాచెల్లెలి ప్రేమానురాగాలకు

ప్రతీక..రక్షా బంధన్

- వెలిసిన రాఖీ దుకాణాలు
- మార్కెట్‌లో సరికొత్త డిజైన్లు
- ఆకట్టుకుంటున్న స్టోన్స్ రాఖీలు
- నేడే రక్షా బంధన్

అచ్చంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త: దూర దేశన ఉన్న అన్నాచెల్లెల, అక్కతమ్ముళ్లకు రక్షాబంధన్ కట్టి ప్రేమానురాగాలను పంచుకునేందుకు నేటి నుంచే సిద్ధమవుతున్నారు. హిందు సంప్రాదాయ పండుగల్లో బంధాలను, బంధుత్వాలను, అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ప్రేమానురాగాలను చాటి చెప్పేది రాఖీ పండుగ ఒక్కటే. అంతటి పవిత్రమైన ప్రాధాన్యత కలిగిన రాఖీ పౌర్ణమి శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజు జరుపుకోవడం అనాధిగా వస్తున్న సంప్రదాయం. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముడు, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అప్యాయాతలను పెంచేది రాఖీ పండుగ. సమాజంలోని సంబంధ బంధ్యావాలను రక్షించేది, అనుబంధం, అప్యాయాతలకు మారుపేరుగా నిలిచి బంధువుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరుస్తుంది. సోదర సోదరీమణుల రక్తసంబంధాన్ని కల కాలం నిలిపేది ఈ రక్షా బంధన్. ఈ పండుగ రోజున అక్కాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లకు రాఖీలను కట్టుకొని వారిపైన ఆత్మీయతను చాటి చెబుతారు. రాఖీని కట్టుకున్న సోదరులు బహుమతులతో తమ ప్రేమను చాటుతారు. నేడు రాఖీ పండుగను నిర్వహించుకునేందుకు ప్రజలు సంసిద్ధమవుతున్నారు. పట్టణ, నగర ప్రాంతాల -మిగతా3లో..

ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను

వేగవంతం చేయాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 18 ప్రభాతవార్త : ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం సాయంత్రం కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ అంశాలకు సంబంధించి రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి అప్పాయపల్లి, గోపాల్‌పేట మండలం మున్ననూరు, సల్కలాపూర్ కు సంబంధించిన వాటికి వారం రోజుల్లో పి.డి అవార్డు జారీ చేయాలని భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ ను ఆదేశించారు.గణప సముద్రం, మాధవరావు పల్లి, మామిడిమాడ ప్రాంతాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఇతర సమస్యలు, పురరావస కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ.ఈ మధుసూదన్ రావు, కేశవరావు, పంచాయతీ రాజ్ ఈ.ఈ మల్లయ్య, తహశీల్దార్లు, డి.ఈలు తదితరులు పాల్గొన్నారు.

2250కిలోల నల్లబెల్లం పట్టివేత

ఇద్దరు సరఫరా దారులపై కేసు నమోదు

రూ. 12 లక్షల విలువైన బెల్లంతో పాటు వాహనం సీజ్

నల్లబెల్లం పట్టుకున్న అధికారులు

బిజినపల్లి,ఆగష్టు 18 ప్రభాతవార్త: నాటుసారా తయారీకి వినియోగించే నిషేధిత నల్లబెల్లం అక్రమ రవాణా చేస్తుండగా మహబూబ్‌నగర్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. బిజినపల్లి మండల కేంద్రంలో ఆదివారం -మిగతా4లో..

తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన

పోరాట వీరుడు

బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్న కలెక్టర్ విజయేంద్రబోయి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 18 ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాట వీరుడు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకుని పద్మావతి కాలనీలోని ఆయన విగ్రహానికి మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు అని ఆయన తెలిపారు. సబండ వర్గాలను ఏకంచేసి మొగల్, వైస్రాయుల నిరంకుశ ఆధిపత్యాన్ని

సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే,కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ఛైర్మన్ అధికారులు

పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్

బ్రాహ్మణవాద భావజాలానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలను కాపాడే బాధ్యతను స్వీకరించాడని, తొలిసారిగా గోల్కొండ కోటపై భారతదేశ జెండాను ఎగురవేశారని తన తల్లిపేరు పెట్టుకొని సర్వాయి పాపన్నగా ప్రసిద్ధి చెందారని, ఇలా చరిత్రలో తల్లిపేరు తన పేరు ముందు పెట్టుకున్న వారు శాతకర్ణి సర్వాయి పాపన్న మాత్రమేనని సమాజంలో పాతుకుపోయిన బలమైన ఫ్యూడల్ కోట గోడలను కూలగొట్టిన యోధులు పాపన్న అని, శత్రువులకు చిక్కకుండా కోటల నిర్మాణం ద్వారా తన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని విస్తరించడం కోసం అహర్నిశలు శ్రమించడం అసాధారణ అంశం అని ఆయన చెప్పారు.ఇలాంటి నాయకుడి చరిత్ర భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వవెంటనే అందె శ్రీ రాసిన రాష్ట్రగీతంలో వీరుల చరిత్రను భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్రగీతంలో వీరుల చరిత్రను పెట్టడం జరిగిందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిరబోయి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, బీసిసంక్షేమ శాఖ అధికారి ఆర్. ఇందిర, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, సిరాజ్‌ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శం...

- కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 18 ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డిలు అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి సందర్భంగా ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నాగర్‌కర్నూల్ పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డిలు సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటి పాలకుల అరాచకాలను అణిచి వేసేందుకు పుట్టిన బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మహనీయులు ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటు పడ్డారన్నారు. సర్ధార్ సర్వాయి పాపన్న ఆనాటి పాలకుల అరాచకాలను అణివివేసి అణగారిన వర్గాల పేదల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు. అన్ని వర్గాల వారు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని, ప్రజా స్వామిక స్ఫూర్తితో పోరాడటం గొప్ప విషయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పనిచేసిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సైతం ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గౌడ్స్‌ల రక్షణ కోసం

సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

కాటమయ్య రక్షణ కిట్లను ప్రభుత్వం అందజేయడం జరిగిందని తెలిపారు. అంతకు ముందు గౌడ సంఘం నాయకులు కలెక్టర్ బదావత్ సంతోషిను, ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజానిజం అలీ, అప్పర్, జిల్లా పంచాయతీ అధికారి రాంమోహన్‌రావు, సహాయ బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరాములు, జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లయ్య, ఉపాధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, నారాయణగౌడ్, వెంకటయ్యగౌడ్, శివయ్య, సంజీవ్, నేతాజీ తదితరులు ఉన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి వేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 18 ప్రభాతవార్త:బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్‌తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆ రోజుల్లో ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ యం.నగేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ వామన్ గౌడ్, సంఘ నాయకులు, జిల్లా అధికారులు సైతం సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉద్యమ స్ఫూర్తితో

అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు

గద్వాల ప్రతినిధి ఆగష్టు 18 ప్రభాతవార్త : తెలంగాణ ధీరత్వానికి సర్దార్ సర్వాయ పాపన్న గౌడ్ ప్రతీక మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అన్నారు. ఆయన జయంతి మహావీరుడికి ఆమె నివాళి అర్పించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో సరిత మాట్లాడుతూ శతాబ్దాల కిందటే రాచరిక, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేషారన్నారు. రాజకీయ, సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి అన్నారు. సర్వాయి పాపన్న చరిత్ర అసామాన్యమైనదని సరిత కొనియాడారు. సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తితో ప్రజాప్రభుత్వం వారి ఆశయాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధూసూదన్ బాబు, కౌన్సిలర్లు నరహరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, అమరావాయి కృష్ణా రెడ్డి, టి. శ్రీనివాసులు, జనార్ధన్ గౌడ్, నర్సన్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కృష్ణయ్య గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, రామచంద్ర గౌడ్, వెంకట స్వామి గౌడ్, శెట్టి ఆత్మకూరు కృష్ణయ్య గౌడ్, తుంకుంట కృష్ణయ్య గౌడ్ రాఘురామి రెడ్డి, టిఎన్ఆర్ జగదీష్, డి.ఆర్.శ్రీధర్, దడవాయి నర్సింహులు, కుమ్మరి నారాయణ, సుదీర, రంగస్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

- కనిపించని భావాలను కళ్ళకు కడుతుంది..
- గతిస్తున్న చరిత్రకు సాక్ష్యం..
- బ్లాక్ అండ్ వైట్ కాలం నుంచి నేటి డిజిటల్ వరకు
- సాంకేతిక పరిజ్ఞానం వైపు కెమెరా జూమ్
- నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

వరినాట్లు వేయడానికి వెళ్లుతున్న మహిళ

ఫోటో తీయని జ్ఞాపకం..

ఓ సజీవసాక్ష్యం..

దేవరకద్ర,ఆగష్టు 18 ప్రభాతవార్త:ఫోటో తీయని జ్ఞాపకం ...గతించిన కాలానికి జీవంగా నిలిచిపోయిన ఓ సాక్ష్యం... కనిపించని భావాలను కళ్ళకు కడుతుంది..సృష్టిలోని అందాలను,ముగ్ధ మనోహర దృశ్యాలకు ఫోటోలు ప్రతిబింబాలవుతాయి..నాటి బ్లాక్ అండ్ వైట్ కాలం నుంచి నేటి డిజిటల్ యుగం వరకు ఎన్నో భావాలు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయి...కాల గర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా ఉంచేది...మారుతున్న రూపాన్ని జీవితాంతం కళ్ళకు కట్టేది ఫోటో...వేయి పదాలు..పలుకరించలేని భావాన్ని ఒక్క ఛాయాచిత్రం చెబుతుంది...వర్తమానాన్ని బందించి భవిష్యత్తుకు కానుకగా ఇస్తుంది.మన ఇంట్లోని ప్రతి ఫోటో వెనుక ఒక జ్ఞాపకం,అనుభూతి,ఒక విషాధం ఉంటుంది... పుట్టిన రోజైన..వివాహ వేడుకైన..సమావేశమైన..టూర్‌కు వెళ్ళిన.. ఇలా ఎక్కడ ఏమి జరిగినా...అక్కడ జ్ఞాపకాలను పదికాలాల పాటు పదిలంగా బందించడానికి కావాలసింది ఫోటోగ్రఫి..నాటి బ్లాక్ అండ్ వైట్ కాలం నంచి నేడు సెల్ఫీ,డ్రోన్ కెమెరాల దశకు కెమెరా కన్ను విస్తరించి ంది...ఫోటో స్టూడియోకు రప్పించుకోనే పనిలేకుండా అరచేతిలో ఇమిడిపోయే స్థాయికి వచ్చింది...ప్రతి ఏడాది ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకొంటాం..అందుకే నేడు అంతర్జాతీయ ఫోటోగ్రఫి దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

ఫోటోగ్రఫీ అంటే.... ఫోటోస్,గ్రాఫ్ అనే రెండు పదాల కలయికగా ఫోటోగ్రఫీ అనే పదం పుట్టింది.గ్రీకు భాషలో ఫోటోగ్రాఫ్ అంటే క్రాంతి కిరణాలతో కూడిన దృశ్యాన్ని రాయడం అని అర్థం.దీనికి వాడే పరికరం పేరు కెమెరా అని,దీంతో తీసే దృశ్యాన్ని కలిపి ఫోటోగ్రఫీ అని పిలుస్తున్నారు.

మొదటి ఫోటో... ఫోటోలను,వీడియోలను రేడియో-సెన్సటివ్ అనే పదార్థం (ఫోటో పేపరు,ప్లాస్ డ్రైవ్,హార్డ్ డిస్క్) పై రికార్డు చేయడా న్ని ఫోటోగ్రఫి అంటారు.1839 జనవరి 9వ తేదీన ఫ్రెంచ్ అకాడమి ఆఫ్ సైన్సెస్ డాగ్యురెటైప్‌ను ప్రకటించింది. లూయిస్ డాగ్యురె మొదటి గాజు పలకపై కొన్ని రసాయ నాలను పోసి,ఛాయాచిత్రాన్ని రూపొందించారు.అది 1839 అగస్టు 19 కావడంతో ఆ నాటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

మారుతున్న ఫోటో టెక్నాలజీ.. 1901లో మార్కెట్‌లోకి కోడక్ బ్రౌనీ రావడంతో ఎవరైన ఫోటోలు తీసుకోనేందుకు వీలైన పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చేసింది.తొలి డిజిటల్ స్కానింగ్ ఫోటోగ్రాఫ్ 1957లో ఆరంభమైంది.డిజిటల్ స్కానింగ్ పక్రియను రస్కేల్‌ఎకిర్స్ అనే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని స్టేషనల్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ స్టాండర్డర్స్,టెక్నాలజీలో గుర్తించాడు.కెమెరా ఇమేజ్‌లను కంప్యూటర్‌లోకి పీడ్ చేయగల పద్ధతిని మెరుగుపరిచాడు.తన కోడుకు వాల్డెన్ ఎకిర్స్‌చ ఇమేజ్‌ను ఇలా తొలిసారి అభివృద్ధిచేశాడు.తొలి కలర్ ఇమేజ్‌ను 1861లో ఫోటోగ్రాఫ్ చేసిన,కలర్ ఫోటోగ్రాఫీపై 19వ శతాబ్దమంతా అభివృద్ధి సాగుతూనే ఉంది.నాటి నుంచి నేటి దాక ఎందరి శాస్త్రవేత్తల కృషి ఉందో గుర్తు చేసుకోవడం కోసమే ఈ ప్రపంచ ఫొటోగ్రఫీ ఉత్సవం.

తల్లిప్రేమ

జాతి వైరం మరచి..

ఆకుల మాటున గుడ్లు పదిలం

పదిలంగా అల్లుకొన్న పాదరిల్లు

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

నివాళులర్పిస్తున్న పెబ్బేర్ గౌడ సంఘం

పెబ్బేర్ ఆగష్టు 18 ప్రభాతవార్త : పెబ్బేరు మున్సిపాలిటీ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు ..నాటి పాలకుల నిరంకశ పాలకులైన యుద్ధం చేసిన యోధుడు రాచరికపు దోపిడిని వ్యతిరేకించిన ధీశాలీ అని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని సుభాష్ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు రామన్ గౌడ్, మాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, బస్వరాజు గౌడ్, టీచర్ నరసింహా గౌడ్, వజగౌని వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, కంచిరావు పల్లశ్యామ్ సుందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ బాలిక చికిత్స పొందుతూ మృతి

దీక్షిత (ఫైల్)

ఆత్మకూర్ ఆగష్టు 18 ప్రభాతవార్త : గత గురువారం హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం పాలుకాగా దీక్షిత తీవ్ర గాయాల పాలై హైదరాబాద్‌లోని ఆసుపత్రిలోని చికిత్స నిమిత్తం చేర్పించారు. గడిచిన మూడు రోజులుగా గాయపడ్డ బాలిక దీక్షిత మృత్యువుతో పోరాడి ఎట్టకేలకు ఆదివారం ఉదయం మరణించినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. దీక్షిత తీవ్ర గాయాల పాలై చికిత్స కోసం కూడా డబ్బులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న నేపథ్యంలో ఆత్మకూరుకు చెందిన పలువురు దాతలు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేసి దీక్షిత ప్రాణాలు కాపాడేందుకు విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికి మృత్యువుతో పోరాడి ఎట్టకేలకు ఆదివారం తుది శ్వాస విడవడం ఆత్మకూరు పట్టణంలోని విషాదఛాయలు అలుముకున్నాయి గత వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మృత్యువాత పడ్డ వారి సంఖ్య నాలుగుకు చేరడం ఆత్మకూర్ పట్టణ ప్రజలను తీవ్రంగా కలిచివేసింది.

హజ్ యాత్రికులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్‌అహ్మెద్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్‌అహ్మెద్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు18 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్‌జిల్లా నుంచి 2025లో హజ్ యాత్రకు వెళ్లదలచిన యాత్రికులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మద్ కోరారు. ఆదివారం జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఆఫ్ లైన్‌లో కాకుండా ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. 2025 హజ్ యాత్ర కోసం ఆన్‌లైన్ ధరఖాస్తులు సెప్టెంబరు 9వరకు చేసుకోవాలన్నారు. పాస్ పోర్టు సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు వంటి సర్టిఫికెట్లు జతపర్చాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తుదారులు ఏమన్న అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి నాగర్‌కర్నూల్‌లోని జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ప్రతి రోజు ఉదయం11 నుంచి 1వరకు సంప్రదించాలని కోరారు. సెప్టెంబర్ 9వ తేదీవరకు ధరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని వారు తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లదలచిన వారు పాస్‌పోర్టు వ్యాలిడిటీ 15 జనవరి 2026వరకు ఉండాలన్నారు. పూర్తి వివరాల కోసం జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని వారు సూచించారు. కార్యక్రమంలో హజ్ సొసైటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ హఖ్, కార్యదర్శి అలహజ్ ఇబ్రహీం, అమీర్ అహ్మెద్, నయీమ్ ఖాన్, ఏజాస్, సలీం, తాహేర్‌లతో పాటు జిల్లా ప్రచార కార్యదర్శి నూరల్ హక్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

ఇటిక్యాల ఆగష్టు 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని 44 నెంబర్ జాతీయ రహదారి ఇటిక్యాల స్టేజిలో ఆదివారం తెల్లవారుజాము నాలుగు గంటల ప్రాంతంలో కారు ఆపి అద్దాలను క్లీన్ చేస్తుండగా వెనక నుండి వచ్చిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కారును ఢీకొనడంతో కారు క్లీన్ చేస్తున్న శివకుమార్. కట్ట జనార్దన్ అలియాస్ నవీన్ కు తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్ లో చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కట్ట జనార్దర్ అలియస్ నవీన్ (25) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు శనివారం రాత్రి 11 గంటల సమయంలో హైదరాబాదు నుండి నంద్యాల జిల్లా సమయంలోని హైదరాబాదు నుండి శనివారం రాత్రి 11 గంటల సమయంలో కారులో పవన్ కుమార్. శివకుమార్ కట్ట జనార్దన్ అలియాస్ నవీన్ వెంకటేష్. వికాస్ సాయి అనే ఐదుగురు స్నేహితులు తిరుపతి రెడ్డి అనే స్నేహితుడి వివాహం నంద్యాల జిల్లా మహానందిలో జరుగుతుండగా కారులో బయటుదేరారని మార్గమధ్యంలో గల మండల పరిధిలోని 44 నంబరు జాతీయ రహదారి ఇటిక్యాల స్టేజి లో కర్నూల్ వైపు వెళ్లే దారిలో ఆదివారం తెల్లవారుజాము నాలుగు గంటల సమయంలోని కారును ఆపి కారు అద్దాలను శివకుమార్ కట్ట జనార్దన్ అలియాస్ నవీన్ లు క్లీన్ చేస్తుండగా అదే సమయంలో కారు వెనకవైపు నుండి హైదరబాద్ నుండి కర్నూలు వైపు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్ బస్సు కారును ఢీకొట్టింది. దీంతో కారు ముందు అద్దాలు క్లీన్ చేస్తున్న శివకుమార్ కు కట్ట జనార్దన్ అలియాస్ నవీన్ లకు బలమైన గాయాలు తగలడంతో వారిని అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక చికిత్స పొందుతూ కట్ట జనార్దన్ అలియస్ నవీన్ మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

కమ్యూనిస్టులు ప్రపంచ శాంతి కోసం కృషి చేయాలి

జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎండి అబ్బాస్

వనపర్తి టౌన్ ఆగష్టు 18 ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం వనపర్తి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సిఐటియు కార్యాలయంలో ఆగష్టు 18 ఆదివారం నాడు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు అమెరికా జర్మన్ జపాన్ ప్రపంచ దేశాలపై తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ దేశాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నాయని సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా కమ్యూనిష్టులు ప్రపంచ శాంతి కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వర్ధిల్లాలి దేశాల మధ్యల స్నేహపూర్వకంతో శాంతియుతంగా సమస్యను పరిష్కారం చేసుకోవాలని ప్రపంచ శాంతి వర్ధిల్లాలని ఆయన అన్నారు. పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని ప్రపంచ దేశాల మధ్య సోదరా భావం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టాంజనేయులు ,డి బాల్ రెడ్డి ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు ,బాల్యా నాయక్ రమేష్ , ఎస్ రాజు, అజయ్ , సాయిలీల , నందిమల్ల రాములు, వెంకట్ రాములు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ అందజేయాలి

అర్హులైన సగం మంది రైతులకు రుణమాఫీ రాలేదు.. రుణమాఫీ విషయంలో రేషన్ కార్డు అనుసంధానాన్ని రద్దు చేయాలి

గద్వాల ఆగష్టు 18 ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్ రెడ్డి రైతులపై వివక్ష చూపుతూ సగం మంది రైతులకు మాత్రమే రుణ మాఫీ చేశారని, పేద రైతులకు మోసం చేశారని బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతేరాజు అన్న విషయాన్ని సిఎం మరచారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న అందరూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. 40 వేల కోట్ల రూపాయలతో మేము గెలిచిన వెంటనే రుణమాఫీ పై తొలి సంతకం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు రుణమాఫీ విషయంలో మౌనంగా ఉన్నారు అన్నారు. ఆహార భద్రత కార్డు ను అనుసంధానం చేసి కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అందజేసి, రైతుల అందరికి రుణమాఫీ చేశామని అబద్ధాలు చెప్పడం హస్యాస్పదంగా ఉందని అన్నారు. క్యాబినెట్ మీటింగు లోనేమో 31 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేస్తామన్నారు. వాళ్లు ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయానికొస్తే 26 వేల కోట్లు మాత్రమే ఉన్నాయని, మరి 17 వేల కోట్ల రూపాయలు కోత పెట్టడం ఎంత వరకు సమంజసం

విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రామాంజనేయులు, రవి కుమార్ ఎకబోటే

అన్నారు. 47 లక్షల మంది రైతులకు రుణమాఫీ అందిస్తామని చెప్పి కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ ఇచ్చారన్నారు. 25 లక్షల మంది రైతులకు మొండి చేయి చూపడం నిజం కాదా అన్నారు. మరి మీ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేసిందని అబద్ధపు మాటలు చెప్పడంలో ఎంత మాత్రం నిజం ఉందని ప్రశ్నించారు. మీరు చెప్పిన అబద్ధపు మాటలను రాష్ట్ర రైతాంగం గమనిస్తుందన్నారు. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎగిరెగిరి చూపిస్తుంది. అన్న సామెత గుర్తుకోస్తుంది. అన్ని ఎద్దేవా చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మనుగడ శూన్యమే అన్నారు. ఇప్పటికైనా మీకు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రతి రైతుకు మీరు చెప్పిన విధంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ అందజేసి మీ పార్టీ ఉనికిని కాపాడుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో రాబోయే రెండు రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రతి రైతు దగ్గరకు వెళ్లి రైతు రుణమాఫీ గురించి తెలుసుకుని జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలను ఎండగడుతామని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఎకబోటే, బిజెపి తాలూక కన్వీనర్, ఇంచార్జి కౌన్సిలర్ రామాంజనేయులు, జిల్లా బిజెపి కిసాన్ సెల్ అధ్యక్షులు మల్లెం దొడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు దేవదాస్, కేశవ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

భూత్పూర్,ఆగష్టు 18,ప్రభాతవార్త : తొలి తెలంగాణ పోరాట యోధుడు,బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన సామాజిక విప్లవ వీరుడు,దక్షిణ భారతదేశంలో మొగల్ సామ్రాజ్య విస్తరణను అడ్డుకున్న ప్రాంతీయ పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375 వ జయంతి వేడుకల్ని ఆదివారం భూత్పూర్‌లో పాపన్న అభిమానులు,వివిధ పార్టీలలో ఉన్న గౌడ సామాజిక వర్గం నేతలు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని భూత్పూర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మూడున్నర శతాబ్దాల క్రితం దక్షిణ భారత చరిత్రలో ఎవరూ చూపని ధైర్యధీశాలి తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు.తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలు,బహుజనుల బాగోగుల కోసం పోరాడి చివరకు మొగల్ చక్రర్తుల కర్కశత్వానికి బలై అమరుడైన సర్వాయి పాపన్న చరిత్రను తెలంగాణలో ప్రతి పౌరుడు,ప్రతి విద్యార్థికి తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు వివిధ పార్టీల గౌడ సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ నుంచి సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ తిరుపతయ్య గౌడ్,సత్తూర్ వెంకటేష్‌గౌడ్,సత్తూర్ సదానంద్‌గౌడ్,చిన్నమురళిధర్‌గౌడ్,సత్తూర్ కరుణాకర్‌గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నుంచి లిక్కి విజయ్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్,లిక్కి సత్యనారయణగౌడ్ (యుగేందర్), లిక్కి రాజేష్‌గౌడ్,మనోహర్‌గౌడ్, బీజేపీ నుంచి లిక్కి హరినాథ్‌గౌడ్, సత్తూర్ సత్తయ్యగౌడ్‌లతో పాటు ఇతర సామాజిక వర్గం నాయకులు తూము శ్రీనివాస్‌రెడ్డి,గడ్డం రాములు, మేకల సత్య నారాయణ, గడ్డం ప్రేమ్,గడ్డం యాదయ్య,మండి ఆటో వెంకటయ్య,మాల విఠల్‌దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న పలు పార్టీల గౌడ సామాజిక వర్గం నాయకులు

సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఇతర నాయకులు

మాజీ ఎమ్మెల్యే ఆశయాలను కొనసాగిస్తాం : నేతల వెల్లడి

ఆత్మకూర్ ఆగష్టు 18 ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అమరచింత నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని ఉమ్మడి ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించారు. ఆదివారం రోజు దయాకర్ రెడ్డి 71వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా కూడలిలో దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆత్మకూరు మండలంలో ప్రస్తుతం అమరచింత లిఫ్ట్ ఎత్తిపోతల పథకాన్ని సాధించి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన కొత్తకోట దయాకర్ రెడ్డి పాలనలో తనదైన ముద్ర వేసుకున్నాడని వారు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అమరచింత నియోజకవర్గానికి ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి చేసిన సేవలు నేటికీ ఆచరణ రూపంలో కొనసాగుతున్నాడని గర్వించదగ్గ విషయం అన్నారు అనంతరం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దయాకర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డి ఉమ్మడి ఆత్మకూరు మండల నాయకులు బాలకృష్ణారెడ్డి, కట్టెలమండి రాములు, వెంకటేష్ ఎస్టిడి శ్రీనివాసులు గాలి పంపు శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరులో దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గొప్ప వీరుడు సర్వాయి పాపన్నకు ఘన నివాళ్లు

గద్వాల, ఆగష్టు 18 ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం విరోచిత పోరాటం చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస రావు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఐడిఓసిలో జిల్లా అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మొగలులను, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన గొప్పవీరుడని అన్నారు. సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, జడ్పీ సీఈఓ కాంతమ్మ, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి సరోజ, కలెక్టర్ కార్యాలయ ఏ.ఓ వీరభద్రప్ప, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

18వ వార్డులో సర్వాయి పాపన్నకు నివాళులు

పాత హౌసింగ్ బోర్డ్ 18 వ వార్డు , 17 వ వార్డు గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ 18వ వార్డు ఇంచార్జ్ మాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పాపన్న పోరాడినట్లు తెలిపారు. పేద ప్రజలకు సంఘటితం చేసి రాజకీయ, సామాజిక సమానత్వమే ఐక్యతకు మూల సూత్రము అని పోరాటం చేశారన్నారు. గోల్కొండ రాజ్యాన్ని ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న అన్నారు. ఆయన చరిత్ర అసమాన్యమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు అచ్చన్న గౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు రామన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రామన్ గౌడ్, ఉపాధ్యాయులు జావేద్, 18వ వార్డు గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

సర్వాయి పాపన్నకు నివాళులు అర్పిస్తున్న గౌడ్ సంఘం నాయకులు

సర్వాయి పాపన్నకు నివాళులు అర్పించిన అధికారులు, రాజకీయ నాయకులు

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

వధూవరులను దీవిస్తున్న ఎమ్మెల్యే

పెబ్బేర్ ఆగష్టు 18, ప్రభాతవార్త: పెబ్బేర్ మండలం కేంద్రంలోని నేడు జరిగిన అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బాలిరెడ్డి కుమారుని వివాహానికి పెబ్బేర్ పట్టణానికి చెందిన అంగన్వాడీ టీచర్ రాధమ్మ కుమారుని వివాహాలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరై నూతన వదు వరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, అయ్యవారిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు వేణు గోపాల్, లక్ష్మణ్, బంధువులు గోల్డ్ బాలస్వామి హాజరయ్యారు.

పుస్తెమెట్టెలు అందజేసిన కోనరాజశేఖర్

పుస్తెమెట్టెలు అందజేస్తున్న కోనరాజశేఖర్ దంపతులు

దేవరకద్ర,ఆగష్టు 18 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం అడవి అజిలాపూర్‌లో ఆదివారం నిరుపేద కుటుంబానికి చెందిన వధువుకు జీకేఆర్ పౌండేషన్ చైర్మెన్ కోనరాజశేఖర్ పుస్తెమెట్టెలు అందజేశారు.గ్రామానికి చెందిన తెలుగు యాట కృష్ణయ్య, చిన్నలక్ష్మమ్మల కూతురు రాధిక వివాహానికి జీకేఆర్ పౌండేషన్ చైర్మెన్ కోనరాజశేఖర్,నవ్య దంపతులు ఈ పుస్తెమెట్టెలు అందజేశారు.అలాగే పట్టుచీరను కూడ అందజేశారు.దీంతో ఆయనను గ్రామస్థులు అభినందించారు.

దయాకర్‌రెడ్డికి నివాళులర్పించిన నాయకులు

ఉట్కూర్, ఆగష్టు 18 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఆదివారం స్థానిక మెయిన్ బజార్ హనుమాన్ మందిర్ దగ్గర మక్తల్ మాజీ ఎమ్మెల్యే కీ.శే. కొత్తకోట దయాకర్‌రెడ్డి 71వ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు విఘ్నేశ్వర్‌రెడ్డి, ఎం. మోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డి,జనార్ధన్‌రెడ్డి, నరసింహగౌడ్, గోపాల్‌రెడ్డి ఇతర నాయకులు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

10 వేల రూపాయలు ఆర్థిక సహాయం

ఆదుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ సిరాజ్

ఆర్థిక సాయం అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సిరాజ్

ఇటిక్యాల ఆగష్టు 18 ప్రభాతవార్త : అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలానికి చెందిన కె. అచల్ అనే బాలుడు 2 సంవత్సరాలుగా నరాల వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితం కాగా విషయం తెలుసుకున్న మానవపాడుకు చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ సిరాజ్ ముందుకొచ్చి బాలుడు వైద్యం కోసం కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాలుడు ఆరోగ్యం బాగుపడాలని భగవంతుని ప్రార్థించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ సిరాజ్ తెలిపారు.

వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి..

భూత్పూర్,ఆగష్టు 18,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గడ్డం ఎల్లప్ప కూతురు అంబిక వివాహం ఆదివారం పట్టణ కేంద్రంలోని కెఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకలకు స్థానిక నాయకులతో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సతీమణి కవిత హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోరింగ్ నర్సింహులు,బజార్ పరుశురాం,గడ్డం శ్రీనివాసులుతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

నూతన వధూవరులతో ఎమ్మెల్యే సతీమణి

తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న

పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జడ్చర్ల,ఆగష్టు 18 ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణం పూలే, అంబేద్కర్‌చౌరస్తాలో సర్దార్ పాపన్నగౌడ్ చిత్రపటానికి బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్, బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎడ్లబాలవర్ధన్‌గౌడ్, బిసి సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 17వ శతాబ్దంలో జమీందారుల ఖజానాను కొల్లగొట్టి పేద ప్రజలకు పంచడంతో పాటు తురుష్కరాజులు, తాబేదారులు, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటతో పాటు 33 కోటలను కైవసం చేసుకున్న ధీశాలి అని కొనియాడారు. భువనగిరి కోటను రాజధానిగా చేసుకుని దాదాపు 30 సంవత్సరాలకు పైగా పాలించిన తొలి బహుజన చక్రవర్తి సర్వాయి సర్వాయి పాపన్నగౌడ్‌ను ఆదర్శంగా తీసుకుని రాజ్యాధికార సాధనకై ముందుకు రావాలని బహుజన శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌నాయక్, కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్, సిపిఎం పార్టీ నాయకులు కురుమూర్తి, తెలుగు సత్తయ్య, బిసి సేన నాయకులు, బొల్లెమోని నిరంజన్, సురభి విజయ్‌కుమార్, జగన్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమ్‌రాజ్, గోనెల రాధాకృష్ణ, సిఐటియు నాయకులు వెంకటేష్, నరెందర్‌గౌడ్, యాదగిరి పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడి ఎంపిక

వంగూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త: నాయిబ్రాహ్మణ సేవా సమితి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా జంపుల గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నాయి బ్రాహ్మణ సేవా సమితి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. నాయి బ్రాహ్మణ సేవా సమితి సభ్యులకు ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలు, సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేసి నాయి బ్రాహ్మణులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ సంఘం ఉపయోగపడుతుందని నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు జంపుల గణేష్ పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు క్షౌరాలు చేస్తూ ప్రజల పరిశుభ్రతకు దోహద పడుతున్నారని, అలాంటి కులానికి సంబంధించిన వ్యక్తులను ప్రభుత్వాలు పట్టించుకొని అభివృద్ధి పర్చాలని ఆయన కోరారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని నాయి బ్రాహ్మణుల సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు ఘన సన్మానం

కొత్తకోట ఆగష్టు 18 ప్రభాతవార్త : మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతన బాధ్యతలు చేపట్టిన పల్లెపాగు ప్రశాంత్ ను కొత్తకోట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం కొత్తకోటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు సమూచిత న్యాయం జరుగుతుందని సీనియర్ నాయకులకు అవకాశాలు అవే వెతుకుంటూ వస్తాయని అందుకు మార్కెట్ చైర్మన్ ఉదాహరణ అని అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తే అవకాశం తప్పకుండ వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యర్తలు తదితరులు పాల్గొన్నారు.

గురుపూజ మహోత్సవం

మక్తల్ టౌన్,ఆగష్టు 18 ప్రభాతవార్త: మండలంలోని బొందల్‌కుంట గ్రామంలో గురుపూజ మహోత్సవం వడ్వాట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమాద్రి విరక్త మఠ సంస్థాన పీఠాధిపతి సిద్ధలింగ స్వాములు హాజరయ్యారు. గురుపూజ కార్యక్రమం అనంతరం వారిని సన్మానించి అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భజన భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వడ్వాట్ నరసింహులు, తాత, బైరంపల్లి బసన్నతాత, డబ్బా హనుమంతు, భీమేష్, ఆంజనేయులు, రాజు, ఎడవెల్లి ఆంజనేయులు, డబ్బా లింగన్న, కతలప్ప, యాంకి శ్రీనివాసులు, ఉప్పర్‌పల్లి నరసింహులు, మల్లేష్, ఉజ్జెల్లి సాబన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబానికి అండగా నిలుస్తాం...

వెల్దండ, ఆగస్టు 18 ప్రభాతవార్త: ఉమ్మడి మండల పరిధిలోని జూపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బాలస్వామి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్ పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. అదే విధంగా పలువురు నాయకులు మాజీ ఎంపీటీసీ బాలస్వామి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల నాయకులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన క్రీడాకారుడు

పసిడి పతకం సాధించిన నవీన్

చిన్నచింతకుంట,ఆగష్టు 18 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో సత్తాచాటి పసిడి పతకాన్ని సాధించిన అల్లిపూర్ గ్రామ క్రీడాకారుడు డి.నవీన్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. ఈనెల 17 నుండి 18 వరకు మెదక్ జిల్లాలోని ఇందిరాగాంధి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తెలంగాణ రాష్ట్రసీనియర్ అండర్ 23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీల్లో సీనియర్ పురుషుల కేటగిరిలో 1500 మీటర్ల రన్నింగ్ విభాగంలో చక్కటి ప్రతిభ సాధించి మొదటి విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ సారంగపాణితో పాటు ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ చేతుల మీదుగా నవవీన్‌కు మెడల్‌తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. గ్రామీణ క్రీడల్లో రాణిస్తూ అథ్లెటిక్ క్రీడల్లో చక్కటి ప్రతిభను సాధించి జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్తా చాటి రాణిస్తున్న చిన్నచింతకుంట మండలం అల్లిపూర్ గ్రామ క్రీడాకారుడు డి.నవీన్‌ను జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీనివాసులు, మాజీ స్పోర్ట్స్ చైర్మన్ అల్లిపూర్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ విష్ణుచారి, కబడ్డీకోచ్ మల్లేష్, మిని ఇండోర్‌స్టేడియం అసిస్టెంట్ నరేష్‌తో పాటు గ్రామస్తులు, యువకులు నవీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్నిపతకాలను సాధించి అటు రాష్ట్రానికి ఇటు దేశానికి మంచి పేరు తీసుకురావాలని అల్లిపూర్ గ్రామ ప్రజలు కోరారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్,ఆగష్టు 18 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని మోనప్పగుట్టపై మౌనేశ్వర ఆలయంలో ఆదివారం మౌనేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పటేల్ పుష్పల త విశ్వకర్మ మైనేశ్వర స్వామివారి పంచలోహ విగ్రహాన్ని ఆలయానికి అందించారు. కార్యక్రమంలో విశ్వకర్మ కుల పెద్దల ఆధ్వర్యంలో విగ్రహ ఊరేగింపుతో కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక యజ్ఞాలు చేపట్టి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. విగ్రహ దాతను శాలువాతో సన్మానించారు. విశ్వకర్మ సంఘం సభ్యులు, మహిళలు ఉన్నారు.

బహుజన అత్మగౌరవానికి ధీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న

అయిజ ఆగష్టు 18 ప్రభాతవార్త : తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని కల్లు గీత కార్మిక సంఘం నేత, మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం అయిజ పట్టణంలోని కొత్త బస్టాండు సమీపంలో సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ.సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా వారి కృషిని, పట్టుదలను, వారు పోషించిన చారిత్రక పాత్రను ప్రతిఒక్కరు స్మరించుకోవాల్సిన తరుణమిది. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం. కార్యక్రమంలో కల్లుగీత సహకార సంఘం అధ్యక్షుడు గోకారి గౌడ్, ఉపాధ్యాక్షుడు నాగన్న గౌడ్, సవారి గౌడ్, భూపతి గౌడ్, వెంకట్రాములు గౌడ్, మునిస్వామి గౌడ్, రంగన్న గౌడ్, రమేష్ గౌడ్, హనుమంతు గౌడ్, యంకన్న గౌడ్, రవి గౌడ్, తిరుమలేష్ గౌడ్, గోవిందు గౌడ్, బుడ్డన్న పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ళ అనుబంధానికి శ్రీరామరక్ష రాఖీ...!

బిజినపల్లి,భూత్పూర్,ఆగష్టు 18 ప్రభాతవార్త : రక్షా బంధన్ ఓ పవిత్ర బంధం. అన్నా చెల్లెళ్ల మధ్య ఉన్న స్వచ్ఛమైన ప్రేమకు నిదర్శనమే ఈ రాఖీ పండుగ. హిందూ సంప్రదాయం ప్రకారం శ్రావణమాసంలో పౌర్ణమి రోజున సోదర,సోదరీమణుల ప్రేమ, ఆప్యాయతకు గుర్తుగా ఈ రాఖీ పండుగను దేశ వ్యాప్తంగా జరుపుకుంటారు. సోదరి కట్టే రాఖీ సోదరుడిపై గల అమితమైన ప్రేమకు ఓ తీప్తిగుర్తు. అంతే కాదు సోదరుల చేతికి రక్షా బంధనాన్ని కట్టి తను పది కాలాల పాటు చల్లగా ఉండాలంటూ మనసారా కోరుకునే వ్యక్తి సోదరి. సోదరుడు రాఖీ కట్టిన సోదరిని అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇస్తాడు. అక్కల అనురాగం,తమ్ముళ్ల ఆత్మీయత అమ్మ నానలో సగమై చెలెమ్మకు తోడు నీడై ఉండే అన్నల పండుగ రాఖీ. ఒకే అమ్మ కడుపులో పుట్టిన ఈ రక్తసంబంధం జీవితాంతం ఆనందంగా కొనసాగాలని, ఒకరికొకరు రక్షగా ఉండాలని ఓ చిన్న రంగుపూల తాడు సాక్షిగా కోరుకుంటారు. సోదరులు కూడా తనకు రాఖీ కట్టిన సోదరిని జీవితాంతం కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కష్ట సుఖాల్లో తోడుండాలని ఈ రాఖీ పండుగ గుర్తు చేస్తుంది. తోబుట్టువుల ప్రేమకు గుర్తుగా కొన్ని ఏ ఏళ్లుగా ఈ రక్షా బంధనం కట్టడం ఆనవాయితీగా సాగుతోంది. తోడబుట్టిన వాడు ఆడబిడ్డలకు తల్లిదండ్రుల తర్వాత ముఖ్యం. అక్కా చెల్లెళ్ల సుఖ సంతోషాలలో సకల సౌభాగ్యాలలో తోడునీడగా ఉంటాడు సోదరుడు. రక్షాబంధన్ ఎలా ప్రారంభమైందంటే పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరాకలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటిని కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి వెంటనే ఓ ఉపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బందనం చేస్తున్నాడని తెలుసుకుని భర్త దేవేంద్రుడు యుద్ధం చేయడానికి ఉత్సాహాన్ని కలిస్తుంది. సరిగ్గా ఆ రోజు రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ,పరమేశ్వరులను, లక్ష్మీ నారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి. ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుడికి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తనపట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు. బలి చక్రవర్తి శ్రీ మహావిష్ణువుకు అమిత భక్తుడు. ఆ విపరీత భక్తితో విష్ణుమూర్తిని తనవద్దే ఉంచుకుంటాడు బలి చక్రవర్తి. శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు విష్ణువు కూడా అతనితో పాటు పాతాళంలో ఉండిపోతాడు. దాంతో లక్ష్మీదేవి విష్ణువును ఎలాగైనా వైకుంఠానికి తీసుకురావాలని ఆలోచించి పాతాళానికి వెళుతుంది. శ్రీ మహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధం కడుతుంది. దీంతో కరిగిపోయిన బలి చక్రవర్తి విష్ణుమూర్తిని తనవెంట తీసుకెళ్లాలని చెబుతాడు. అలా లక్ష్మీదేవి తన భర్తను వైకుంఠానికి తీసుకుని పోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడిందని చరిత్ర కారులు చెబుతున్నారు. బలి చక్రవర్తి భక్తి అనే అర్థం వచ్చేలా రాఖీని బలేవా అని కూడా పిలుస్తారు. చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య రోక్సానా తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది. జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తుపూర్వం 326లో భారతదేశంపై దండెత్తుతాడు. ఆ క్రమంలో బాక్ట్రీయా (నేటి ఆఫ్ఘనిస్తాన్)కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకుంటాడు. ఆమె వివాహ సంబంధాన్ని ఉపయోగించుకుని మధ్య ఆసియా దేశాలను, ముఖ్యంగా జీలం, చినాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆలోచన. అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు. పురుషోత్తముడి శత్రు రాజు అంబి,అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు. పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు. అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది. తన భర్తను చంపవద్దని పురుషోత్తముడిని కోరుతుంది. దీంతో పురుషోత్తముడు యుద్ధం గెలిచినా అలెగ్జాండర్‌ను చంపకుండా విడిచిపెడతాడు. ఆ సోదర బంధమే అలెగ్జాండర్‌పై దాడి చేయకుండా అడ్డుకుందని ప్రచారంలో ఉంది. అంతేకాదు దేవతల్లో మొదటి పూజను అందుకునే విఘ్ననాథుడు కూడా తన సోదరితో కలిసి రక్షాబంధనాన్ని జరుపుకోవడం చూసి, అతని కుమూరులు శుభ్, లాబ్ కూడా తన సోదరైన సంతోషిమాతో రాఖీ పండగను జరుపుకున్నారని చరిత్రలో ప్రచారంలో ఉంది. ద్వాపర యుగంలో జరిగిన మహాభారత యుద్ధంలో కుంతిరాణి తన మనవడు అభిమన్యు, సుభద్ర, అర్జున్ కుమారుడు మణికట్టు మీద పవిత్రమైన దారాన్ని కట్టుకున్నట్లు చెబుతారు.

బహుజన విప్లవ యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్

కుప్పగండ్ల,కంటోనిపల్లిగ్రామాల్లో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

కల్వకుర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త: తెలంగాణ బహుజన, గౌడల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన కృషి చరిత్రలో ఎప్పటికి నిలిచిపోతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతిని పురస్కరించుకొని వెల్దండ మండలం కుప్పగండ్ల, కంటోనిపల్లి గ్రామాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్ధార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాలను మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, పీసీడీ సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌లతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో అణిచివేతకు, వెట్టిచాకిరి, బానిసత్వం, తరతరాల ఊడిగం, విలువ లేని కులాలకు చెందిన సర్ధార్ సర్వాయిపాపన్నగౌడ్ అణిచివేయబడ్డ కులాలను ఏకం చేసి మొగులాల్‌పై తిరుగుబాటు చేసి ఔరంగజేబునే గడగడలాడించిన ధీరశాలి అని ఆయన పేర్కొన్నారు. రజాకారుల పాలనలో తెలంగాణ ప్రజలు దోపిడి, అరాచాకాలకు గురి చేస్తూ రజాకారులు నానా హింసలు పెట్టిన సమయంలో సర్వాయిపాపన్నగౌడ్ తెలంగాణ ప్రజలను కాపాడుకునేందుకు ఉద్యమ సారథిగా ఉండి తెలంగాణ ప్రజలను కాపాడిన ఘనత సర్వాయి పాపన్నకే దక్కిందని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను గౌడ సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు మట్ట వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, నాయకులు విష్ణుగౌడ్, భీమయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, శేఖర్ ముదిరాజ్, నిరంజన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఈనెల 20 నుండి రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు

నారాయణపేట టౌన్,ఆగష్టు 18 ప్రభాతవార్త: నారాయణపేట పరిమళాపురంలో వెలసిన రాఘవేంద్రస్వామి ఆలయంలో ఈనెల 20 నుంచి 22 వరకు మూడు రోజుల పాటు రాఘవేంద్రస్వామి 353వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు రాఘవేంద్రస్వామి సమితి తగిన ఏర్పాట్లను చేపట్టింది. మూడు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 20న మంగళవారం పూర్వారాధనలో భాగంగా సుప్రభాతం, పంచామృతాభిషేకం, మహాపూజ, తులసి అర్చన, అష్టోత్తర పారాయణం, మహానైవేద్యం, అష్టోదకం, అలంకారం, పంక్తి భోజన పల్లకి సేవా, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 21న బుధవవారం మధ్య ఆరాధనను పురస్కరించుకుని విశేష పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, తులసి అర్చన గోపాల కార్యక్రమం, భజన, పల్లకిసేవ సర్వ సేవవా కార్యక్రమాలు, 22న గురువారం ఉత్తరారాధన, ప్రత్యేక పూజలతో పాటు మధ్యాహ్నం మహా రథోత్సవం, ప్రహ్లాద రాజా విగ్రహానికి కనక అభిషేకం, సర్వసేవ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని రాఘవేంద్ర స్వామి ఆలయ అర్చకులు నరసింహచారి కోరారు.

సామాజిక, రాజకీయ విప్లవవీరుడు సర్వాయి పాపన్నగౌడ్

బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్

పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాస్ సాగర్, నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 18 ప్రభాతవార్త: సామాజిక, రాజకీయ విప్లవకారుడు, ఏడు నెలలు గోల్కొండ కోటను ఏలిన మొట్ట మొదటి తెలుగు ధీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్‌సాగర్ అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి కార్యక్రమాన్ని ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ అసాధారణంగా ఎదిగి చరిత్ర సృష్టించాడని, ఓ సైనికుడు తన మిత్రుడిని ఒకసారి అకరాణంగా కాలితో తన్నబోయినప్పుడు ఆవేశం ఆపుకోలేక పాపన్న గీత కత్తితో ఆ సైనికుడి మెడ కోశాడని అక్కడ మొదలైన తన గెరిల్లా యుద్ధం గోల్కొండ కోటకు చక్రవర్తి అయ్యే వరకు సాగిందని అసమాన ప్రతిభతో ఆ కాలంలో ధైర్యశాలిగా, ఆదర్శంగా నిలిచారని శ్రీనివాస్ సాగర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో జాంద్ర జిల్లా అధ్యక్షుడు మహెందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలను రౌడీ మూకలు అంటే సీఎం రేవంత్ రెడ్డిని అన్నట్లే

గద్వాల ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నాయకుల ఫైర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గద్వాల ఆగష్టు 18 ప్రభాతవార్త : మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటనను కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనే సందర్భం పై గద్వాల శాసనసభ్యులు అసత్య ప్రేరేపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, అచ్చన్న గౌడ్, అమరవాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్ రాంరెడ్డిలు అన్నారు. గద్వాల ఎమ్మెల్యే ఇప్పటికి ఏ పార్టీలో కొనసాగుతున్నారు. అనేది స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన ఉండి ఉంటే శనివారం రోజు మంత్రి జూపల్లి పర్యటనను కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులను రౌడీ మూకలు, అనే పదాలు వాడి చిత్రీకరించి మాట్లాడరన్నారు. ఈ విధంగా మాట్లాడితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల మనోభావాలు దెబ్బ తినవా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఈ మాట అన్నారు. అంటే నేరుగా సీఎం రేవంత్‌రెడ్డిని అన్నట్లే అని ఎమ్మెల్యే పై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చీటికి, మాటికి లోకల్, నాన్ లోకల్ అనే పదాలు వాడుతున్నారని ఎవరు లోకల్ ఎవరు నాన్ లోకల్ అనేది తెలుసుకోవాలన్నారు. మీరు ఎమ్మెల్యే కాకముందు జడ్పిటిసిగా గద్వాల నుంచి పోటీ చేసినప్పుడు మీ సొంత మండలం ధరూరు కదా అని, గద్వాల మండలం నాన్ లోకల్ కిందికి రాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి సరితా తిరుపతయ్యకు టికెట్ వచ్చింది పోటీలో ఉన్నారని ఆమెకు టికెట్ రావడంతో జీర్ణించుకోలేని మీరు మీ రెండు పార్టీలు ఒకటి అయి ఆమెను ఓడకొట్టడం నిజం కాదా అని ప్రశ్నించారు. మా నాయకురాలు అతి స్వల్ప మెజార్టీతో ఓడిపోడం జరిగిందన్నారు. అయినా కూడా సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో పనిచేస్తున్నారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు తెలియపరుస్తున్నారని అన్నారు. శనివారం రోజు కేవలం సరితా తిరుపతయ్య పక్షాన కేవలం మంత్రిని ప్రతిఘటించడం జరిగింది అని అడ్డుకోవడం లేదని అన్నారు. ఎవరు మీద కోసం లేదని మంత్రి మీద కోపం లేదని మంత్రి రాష్ట్రానికి సంబంధించిన, జిల్లాకు సంబంధించిన మంత్రి అని ఆయన అన్నారు. మంత్రిపై మాకు ఎలాంటి కోపం లేదన్నారు. శనివారం రోజు జరిగిన కార్యక్రమం అంతా ప్రశాంతంగా ముగిసిన తర్వాత కూడా కాంగ్రెస్ నాయకులపై ఇలాంటి మాటలు మాట్లాడడం సరైనది కాదని అన్నారు. ఎవరు నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేది ప్రజలకు అందరికీ తెలుసునని , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రౌడీ మూకలు అని అనడం కరెక్ట్ కాదన్నారు. ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చెయొద్దని అన్నారు. ఈ కార

సేవాభావంతో వైద్యం అందించండి:ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్,ఆగష్టు 18 ప్రభాతవార్త: ప్రజలకు సేవా భావంతో వైద్యాన్ని అందించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన బిందు ఆసుపత్రిని ఆయన ప్రారంభించి ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్యం అందించాలని రోగులపై అధికంగా ఖర్చుల భారం పడకుండా జాగ్రత్త వహించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిరబోయి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ గణేష్, డా.సునిల్, ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డా. రాంమోహన్, డా.సామ్యుల్,సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా చౌడమ్మ బోనాలు

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల,ఆగష్టు 18 ప్రభాతవార్త: జడ్చర్ల నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అమ్మవారిని ప్రార్థించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో జరిగిన చౌడమ్మ బోనాల ఉత్సవాలు పట్టణ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. చౌడమ్మ బోనాల సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. వర్షాలుబాగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో దొండ్లపల్లి ఎంపిటిసి అభిమన్యురెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు
నిర్వహిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, నాయకులు

వాహనం బోల్తా... ఒకరు మృతి... పలువురికి గాయాలు

శ్రీశైలం ప్రధాన రహదారిపై ప్రమాదం

అచ్చంపేట, ఆగష్టు 18 ప్రభాతవార్త: హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా,పలువురు గాయపడిన సంఘటన ఆదివారం తెల్ల వారు జామున చోటు చేసుకుంది. అచ్చంపేట ఎస్ఐ రాము తెలిపిన వివరాల ప్రకారం మహరాష్ట్రలోని బీర్ జిల్లా వద్వాని మండలం ఊప్లి గ్రామానికి చెందిన విక్కి తన కుటుంబ సభ్య లతో కలిసి తన బొలెరోవాహనం శ్రీశైలదర్శనానికి బయలుదేరారు.ఆదివారం తెల్లవారుజామున వీరు ప్రయాణిస్తున్న వాహనం అచ్చంపేట మండలం చందాపూర్ సమీపంలో అదుపు తప్పి చెట్టును ఢీకొట్టి పక్కనే ఉన్న చంద్రసాగర్ కాల్వలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహనంలోని 8 మంది గాయపడ్డారు. వీరిలో విక్కి, అతని తల్లి రుక్మిణి, తండ్రి విఠల్ తీవ్రంగా గాయపడటంతో క్షతగాత్రులను 108 వాహనంలో అచ్చంపేటలోని ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్సకోసం నాగర్‌కర్నూల్‌జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ రుక్మిణి మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు.డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనంనడపటంతోనే ప్రమాదం చోటు చేసుకుందని ఎస్ఐ పేర్కొన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం

తెల్కపల్లి,ఆగష్టు 18 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని యోగభవనంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంస్థ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా వచ్చిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ పాలమూరు విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ కట్ట ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా భారతదేశంలో హిందూ సంస్కృతి ఉన్న ఏకైక దేశం అని దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రక్షాబంధన్ కార్యక్రమం అంటే అన్నా చెల్లెల అనుబంధమే కాకుండా మన దేశాన్ని మనం కాపాడుకోవాలంటే ఒకరికి ఒకరు రక్షా కట్టుకుని నినదించాల్సిన అవసరం ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేయడానికి ఎన్నోసంస్థలు ఎదురుచూస్తూ ఉన్నాయని వారు చేస్తున్న ప్రయత్నాలను మనమందరం కలిసికట్టుగా ఎదుర్కోవాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బుచ్చన్న పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువకులు, విద్యార్థులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

అంబటపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ

లింగాల,ఆగష్టు 18 ప్రభాతవార్త: బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో మెడికల్ విద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ ఆదివారం మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దారుణానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసిన వారిని వెంటనే శిక్షించడంతోపాటు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబటపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ

డిసిసిబి ఎన్నికల షెడ్యూల్ విడుదల

మహబూబ్‌నగర్ ప్రెసిడెంట్ పోస్టుకు ఆగష్టు 23న ఎన్నిక నిర్వహణ

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 18 ప్రభాతవార్త: రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ జిల్లా కేంద్ర సహకార (డిసిసిబి) బ్యాంక్ లిమిటెడ్ మహబూబ్‌నగర్ ప్రెసిడెంట్ పోస్టుకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు సహకార శాఖ డిప్యూటి రిజిస్ట్రార్ ఎన్నికల అధికారి టైటస్‌పాల్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసిసిబి బ్యాంక్ లిమిటెడ్ మహబూబ్‌నగర్ ప్రెసిడెంట్ ఎన్నికకు ఆగస్టు 23న బ్యాంక్ ఆవరణలో నామినేషన్‌లు ఉదయం 9 గం.ల నుండి 11 గం.ల వరకు స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ప్రెసిడెంట్ ఎన్నికలో డిసిసిబి బ్యాంక్ లిమిటెడ్ మహబూబ్‌నగర్ 15 గురు డైరెక్టర్‌లు ఓటింగ్‌లో పాల్గొనడానికి అర్హులని ఆయన తెలిపారు. ఆగస్టు 23న ఉదయం 11 గం.ల నుండి 11.30 గం.ల వరకు నామినేషన్‌ల పరిశీలన, 12 గం.ల నుండి 2 గం.ల వరకు నామినేషన్‌ల ఉపసంహరణ, మధ్యాహ్నం 2.30 గం.ల వరకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించనున్నట్లు, సాయంత్రం 3 గం.ల నుండి 5 గం.ల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు సాయంత్రం 5.30 గం.లకు ఓట్ల లెక్కింపు నిర్వహణ, ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాల ప్రకటన చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆలయంలోకి దళితులు ప్రవేశించకుండా తాళం..!

కృష్ణ,ఆగష్టు 18 ప్రభాతవార్త: ఈ ఆధునిక కాలంలోనూ కొన్నిచోట్ల దళితుల పట్ల వివక్ష చూపుతూ సామాజిక దురాచారాలు కొనసాగిస్తున్నారు. అంటరానితనం వంటి దురాచారాలను ఎప్పుడో రూపుమాపారు. అయితే ఇప్పటికీ కొన్నిచోట్ల దళితులను ఆలయాల్లోకి అనుమతించకుండా కొందరు అడ్డుకోవడం జరుగుతుంది. తాజాగా నారాయణపేట జిల్లాలో ఇటువంటి ఘటనే చోటు చేసుకుంది. కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో దళితులు ఆలయంలోకి రాకుండా పూజారి అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ముడుమాల్ గ్రామంలోని శ్రీ యాదవేంద్ర స్వామి దేవాలయంలో దళితులు పెళ్లి చేసుకోవాలని ఏర్పాట్లు చేసుకున్న సందర్భంగా ఆదివారం దళితులందరు ఆలయానికి వెళ్లారు. అయితే ఆలయ పూజారి దళితులను ఆలయంలోకి ప్రవేశం లేదంటూ తాళం వేసుకుని వెళ్లిపోయారు. దీంతో దళితులు అక్కడ నిరసనకు దిగారు. చివరకు మూసి ఉన్న గుడి బయటనే పెళ్లి చేసుకుని నిరాశతో వెళ్లిపోయూరు. అయితే తక్కువ కులం వారు ఎవరు గుడి లోపలికి వెళ్లరాదని ఈ గుడి మాకు సంబంధించిందని పూజారులు అంటున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ గుడి మొత్తం ఒక ప్రభుత్వ ఉద్యోగి ఆధ్వర్యంలోనే నడుస్తుందని ఆయన చెప్పిందే వేదమని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనను కుల నిర్మూలన పోరాట సమితి వ్యతిరేకిస్తుందని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఆలయం బయటనే పెళ్లి జరుపుకుంటున్న దృశ్యం

అన్నాచెల్లెలి ప్రేమానురాగాలకు ప్రతీక..రక్షా బంధన్

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్‌లలో రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక రాఖీలతో సందడిగా మారాయి. వినియోగదారులను ఆకట్టుకునే విధంగా సరికొత్త రాఖీలు మార్కెట్‌లో వ్యాపారులు అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. గురువారం జరుపుకునే రాఖీ పండుగ విశిష్టతపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

రాఖీ పండుగ విశిష్టత.

రక్షా బంధన్ అనేది కేవలం అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు కట్టుకునేది కాదు. రక్షా బంధన్ ద్వారా నీకు నేను, నాకు నువ్వు అనే రక్షా కల్పించాలనే ప్రతిజ్ఞ, ఆత్మీయులకు భరోసా కల్పించడం కోసమని ధర్మశాస్త్రం చెబుతుంది. రాజుల వంశాల నుంచి ఈ పండుగ ప్రారంభమైనట్లు పురాణాలు చెబుతున్నాయి. రాజ వంశీయులు ఇబ్బందులు, ప్రమాదాలు కలుగుతాయనే కారణంగా వాటి నుంచి రక్షణ పొందడానికి కట్టుకునే అనవాయితీ మించి ఈ రక్షా బంధన్ వచ్చినట్లు తెలుస్తుంది. పురాణ కాలంలో రాజులు యుద్ధలకు వెళ్లే ముందు, ఏదైనా కార్యం తలపెట్టే ముందు రక్షాను కట్టుకొని ఆ తర్వాత కార్యాలను మొదలు పెట్టి గెలుపొందే వారు. రాఖీ పౌర్ణమి రోజు కట్టే రక్షలో అసామాన్యమైన విష్ణు శక్తి ఉంటుందని ప్రజల ప్రగాఢ విశ్వాసం. నేటి యుగంలో అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు మాత్రమే రాఖీలను కట్టుకుంటున్నారు. పూర్వ కాలంలో భర్తకు భార్య రక్షణ కోసం రాఖీని కట్టేది. దేవ, దానవా యుద్ధంలో ఇంద్రుడికి విజయం కలుగాలని షచీదేవీ రక్షా కడుతుంది. చరిత్ర విషయానికొస్తే పురుషోత్తముడితో తలపడటానికి సిద్ధంగా ఉన్న అలెగ్జాండర్ విషయం తెలుసుకున్న అలెగ్జాండర్ భార్య రుక్సాన బేగం పురుషోత్తముడి ఆశ్రయం కోరి రాఖీ కడుతుంది. దీనికి బహుమానం తన భర్త ప్రాణాలను కాపాడమని కోరుతుంది. తన చేతికి ఉన్న రక్ష కారణంగా అలెగ్జాండర్‌ను చంపకుండా వదిలేస్తాడు పురుషోత్తముడు. కులమతాలకు అతీతంగా అనాటి కాలంలోనే అంతటి విశిష్టతను సంపాదించుకున్న రాఖీ పండుగను నేటి యుగంలోను మహిళలు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.

రాఖీని ఎప్పుడు కట్టాలి..

సంప్రదాయం ప్రకారం ప్రొద్దునే లేని తలంటూ స్నానం ఆచరించి రక్షను పూజించాలి. ఆ తర్వాత అన్నదమ్ముళ్లకు నుదుటిన తిలకం పెట్టాలి. శ్రావణ పౌర్ణమి రోజున మధ్యాహ్న సమయంలో రాఖీ కట్టాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆ తర్వాత నోరు తీపి చేయడం సంప్రదాయం. మనం చేసే ప్రతి ప్రనికి కర్మ సాక్షి ఆ సూర్యనారాయణుడు మధ్యాహ్న వేళ సూర్య కిరణాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అంతటి తేజస్సు రాఖీలో ఇమిడి ఉంటుందని, ఆ సమయంలోనే రాఖీని కట్టాలనేది శాస్త్రం చెబుతుంది. ఇది ఇలా ఉండగా వివాహాలు అయిన ఆడపడుచులు తమ పుట్టింటికి వెళ్లి అన్నలకు, తమ్ముళ్లకు రాఖీ కట్టుకోవడం మన ఆచారంగా చెప్పుకోవచ్చు.

ఆకట్టుకునే విధంగా సరికొత్త డిజైన్లలో రాఖీలు

సోదర సోదరీమణుల్లో అప్యాయతను పెంపొందించే రాఖీ పండుగను జరుపుకునేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. రాఖీలను కొనుగోలు చేసేందుకు సోదరీమణులు దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. రాఖీ పండుగ సందర్భంగా మార్కెట్‌లో కొత్త కొత్త డిజైన్లతో కూడిన రాఖీలు అందుబాటులోకి వచ్చాయి. దూది రాఖీల నుంచి మొదలుకొని స్టోన్స్‌తో తయారు చేసిన రాఖీలు, వెండి రాఖీలు బాగా దర్శనమిస్తున్నాయి. అంతే కాకుండా వెండితో తయారు చేసిన రాఖీలు సైతం మార్కెట్‌లో విక్రయాలకు సిద్ధంగా ఉన్నాయి. రూ.5ల నుంచి మొదలు కొని రూ.500ల వరకు రాఖీలు అందుబాటులో ఉన్నాయి. చిన్నారుల కోసం చోటా భీం, స్పైడర్‌మెన్, బెన్‌టెన్, కార్లు, మోటర్‌బైక్‌ల వంటి బొమ్మలతో కూడిన రాఖీలను ప్రత్యేకంగా తయారు చేసి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. ఇవే కాకుండా రంగు రంగుల కలర్లతో కూడిన లైటింగ్ రాఖీలు కూడా సిద్ధంగా ఉన్నాయి. ఇది వరకు బ్యాంగిల్స్ షాపులలో మాత్రమే రాఖీలు ఉండగా, ప్రస్తుతం ప్రత్యేకంగా స్టాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు జరిపిస్తున్నారు.

2250కిలోల నల్లబెల్లం పట్టివవేత

(మొదటి పేజీ తరువాయి)

తెల్కపల్లి జామున కర్నూల్ నుండి తెల్కపల్లి, వట్టిపల్లి తండాకు అక్రమంగా నల్లబెల్లం తరలిస్తున్నారనే సమచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. కర్నూల్ నుంచి వచ్చిన బొలెరో పిక్ అప్ వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించగా 30 కిలోల 75 బ్యాగులు 2250 కిలోల నల్ల బెల్లంతో పాటు, ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కళ్యాణ్ తెలిపారు. కర్నూల్ నుంచి చాలా కాలంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెల్కపల్లి, కొల్లాపూర్ ప్రాంతాలకు నాటుసారాకు వినియోగించే బెల్లం, పట్టికను ఎక్సైజ్ పోలీసులకు దొరకకుండా సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పక్కా సమాచారం మేరకు నిర్వహించిన దాడుల్లో పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిరుమలలాపూర్ గ్రామానికి చెందిన పుట్ట శ్రీనివాసును అరెస్టు చేయగా తెల్కపల్లి మండలం వట్టిపల్లి తండాకు చెందిన ముడావత్ ప్రతాప్ పరారీలో ఉన్నాడని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో ఎక్సైజ్‌శాఖ నాటుసారాను ఆగస్టు 31 నాటికి నిర్మూలించాలనే లక్ష్యంతో విస్తృతంగా దాడులు చేయనున్నట్లు తెలిపారు. నిషేధిత నల్ల బెల్లం అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం పట్టుకున్న వారిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ శ్రీనివాస్, సిఐలు బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వంరెడ్డి, శారద, ఎస్సై సృజన్‌రావుతో పాటు సిబ్బంది చంద్రయ్య, సూర్యం, మునిందర్, జనార్ధన్ పాల్గొన్నారు. బెల్లం సరఫరా చేస్తున్న వాహనాన్ని పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి అభినందించారు.

ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్దాం

పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

బిజినపల్లి,ఆగష్టు 18 ప్రభాతవార్త: సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ పాపన్నగౌడ్ అని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సర్దార్ పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో ఆదివారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పాపన్నగౌడ్ ప్రదర్శించిన ఆత్మగౌరవ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఆయన కృషిని ఆదర్శంగా తీసుకుని గౌడ కులస్తులు ముందుకు సాగాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో గౌడులకు ఇచ్చిన హామీలను దశలవారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో బాలరాజ్‌గౌడ్,పుప్పాల శ్రీనివాస్‌గౌడ్, అంతటి వేణుగోపాల్ గౌడ్, మారేపల్లి చంద్రగౌడ్, అమికె భగవంతుగౌడ్, సుదర్శన్‌గౌడ్, దామోదర్‌గౌడ్, మారేపల్లి శంకర్‌గౌడ్, అల్వాల శ్రీశైలంగౌడ్, సాయి కిరణ్‌గౌడ్, నారాయణగౌడ్, కృష్ణమూర్తిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌గౌడ్,నరెందర్‌గౌడ్,తిరుపతయ్యగౌడ్,మల్లయ్యగౌడ్, రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రామన్‌గౌడ్, రవిందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

పోరాట యోధుడు సర్వాయి పాపన్నగౌడ్

చిన్నచింతకుంట,ఆగష్టు 18 ప్రభాతవార్త: సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం నేతలు మాట్లాడుతూ తెల్లోడిమీద తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగ్గ విషయమని తెల్లోడు మనదేశంపై కన్నేయడం కంటే ముందే సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్నిపట్టి పీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను ఎదిరించి ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడిగా చరిత్రకెక్కిన ఒక బహుజన వీరుడు సర్దార్ పాపన్నగౌడ్ అన్నారు.కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు తిరుపతిగౌడ్, మోహన్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, లోకన్నగౌడ్, శ్రీనివాసులుగౌడ్, సురేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, విశ్వనాథగౌడ్, సత్యంగౌడ్, రమేష్‌గౌడ్, రామన్‌గౌడ్, మురళిగౌడ్, కోటేష్‌గౌడ్, కర్ణగౌడ్ పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

రాజాపూర్,ఆగష్టు 18 ప్రభాతవార్త: వందేళ్ల క్రితమే నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక న్యాయమే ధ్యేయంగా పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం రాజాపూర్ మండల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, నారాయణగౌడ్, మల్లేష్‌గౌడ్, ఉదేశ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బాలస్వామిగౌడ్, వెంకటయ్యగౌడ్, శ్రీనుగౌడ్, రవిందర్‌గౌడ్, గిరిగౌడ్, గంగాధర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్,సూరిగౌడ్, ఉదయ్‌గౌడ్, బాలాగౌడ్, నరేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, మహేష్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న జయంతి వేడుకలు

మూసాపేట,ఆగష్టు 18 ప్రభాతవార్త: బహుజన యోధుడు సర్దార్ పాపన్న జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని చక్రాపూర్, మూసాపేట రైతు వేదికలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు మాజీ ఎంపిపి బగ్గి కృష్ణయ్య, మాజీ జడ్పీటిసిలు రామన్‌గౌడ్, ఇంద్రయ్యసాగర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి శేఖర్‌లు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గౌడ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకట్‌రాములు గౌడ్,తిరుపతయ్యగౌడ్,శశిధర్‌గౌడ్,రవిందర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు భాస్కర్‌గౌడ్, బుచ్చన్నగౌడ్,చంద్రశేఖర్,రేవతి, విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపిటిసిలు సత్యనారాయణ, గోవర్ధన్, చక్రపూర్ స్వామిగౌడ్, భీంరాజుగౌడ్, యాదయ్యగౌడ్, మాజీసర్పంచ్ రఘురాములు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

మాజీ ఎంపిపి యాదగిరిగౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్

బాలానగర్,ఆగష్టు 18 ప్రభాతవార్త: తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని మాజీ ఎంపిపి యాదగిరిగౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, నేరెళ్లపల్లి సుధాకర్‌గౌడ్, యాదయ్యగౌడ్, నవీన్‌గౌడ్‌లు పేర్కొన్నారు. బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి సందర్భంగా బాలానగర్, నేరళ్లపల్లి తదితర గ్రామాలలో ఆ మహావీరుడి చిత్రపటానికి స్థానిక గౌడ సంఘం నాయకులు నేరెళ్లపల్లి సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి, రాజకీయ సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తిగా సర్వాయి పాపన్నగౌడ్ చరితం అసామాన్యమైదనని కొనియాడారు. వారి ఆశయాల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని గౌడ కులస్తులకు తనవంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున జయంతి వేడుకలు జరిపి తనను ఆహ్వానించిన స్థానిక గౌడ సంఘం నేతలకు ప్రత్యేక శుభాభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పెద్ద ఎత్తున పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌడసంఘం నేతలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ జయంతి
వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

మక్తల్,ఆగష్టు 18 ప్రభాతవార్త: సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలు ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మిని ట్యాంక్ బండ్ వద్ద ఆయన చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండయ్య,నర్సింహగౌడ్, చంద్రకాంత్‌గౌడ్, సోమశేఖర్‌గౌడ్, కోళ్ల వెంకటేష్, కర్నిస్వామి, రాజశేఖర్‌రెడ్డి, గణేష్, రవికుమార్, రామాంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పెళ్లి వేడుకల్లో పాల్గొన్న ఎంపి అరుణమ్మ

నూతన వధూవరులతో ఎంపి డి.కె.అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 18 ప్రభాతవార్త: పార్టీ కార్యకర్తల కుటుంబాల్లో మరింత సంతోషాలు నింపుతున్నారు మహబూబ్‌నగర్ ఎంపి అరుణమ్మ. ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలో జరిగిన పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బంధువుల కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవ దంపతులను ఆశీర్వదించారు. తమ కుటుంబ సభ్యులు, బంధువుల వివాహ వేడుకల్లో తమ అభిమాన నాయకురాలు అరుణమ్మ పాల్గొనడంపై పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

మండల ఏఓ అలంపూర్‌కు బదిలీ

లింగాల,ఆగష్టు 18 ప్రభాతవార్త: లింగాల మండలంలో వ్యవసాయాధికారిగా విధులు నిర్వహించిన ఏఓ నాగార్జునరెడ